తేడాలు వస్తే ఇంటికే...: మంత్రి కొట్టు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమిషనర్ హరిజవహర్ లాల్, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, దేవాదాయశాఖ ఆర్జేసిలు తదితరులు గురువారం దర్శించుకున్నారు. వీరికి కార్యనిర్వాహణాధికారి వి.త్రినాధరావు పూలమాలలు వేసి వేద, నాదలా నడుమ అర్చక స్వాములచే పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలు దర్శించే భక్తులు పరవశించే విదంగా మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అదేవిదంగా ఆయా దేవాలయాలకు భూములు అన్యాక్రాంతం కాకుండా, ప్రజలకు నష్టం వాటిల్లకుండా న్యాయ పరంగా పారదర్శకంగా అందరికి న్యాయం చేస్తామన్నారు. పిదప కృష్ణాపురం గోశాలలో సింహచలం దేవస్థానం సిబ్బ ందితో సమావేశం అయ్యారు. దేవాలయ భూముల పరిరక్షణ ఏఈఓ, లీగల్ విభాగం ఏఈఓలను అన్నిటికి ఈఓ ఉండాలా? మీ మీ విధులు సక్రమంగా నిర్వహించలేరా? అంటూ ఒక ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు మీరు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఏఈఓలు, ఈఈలు, సూపరింటెండెంట్లు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యం

ఉప ముఖ్యమంత్రి బూడి

విశాలాంధ్ర - కె.కోటపాడు: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. గురువారం డి.అగ్రహారంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. ప్రతి మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించామని, ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఎంపీ డీవో కె.శచిదేవి, తహశీల్దార్ రమేష్ బాబు పాల్గొన్నారు.

రీ సర్వే మరింత వేగవంతం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని పాలవలస గ్రామ పంచాయతీలో జగనన్న భూ సర్వే వేగవంతంగా జరుగుతుంది. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట ప్రకారం 2023వ సంవత్సరం డిసెంబర్ కల్లా సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించడంతో సర్వే ప్రక్రియ వేగవంతం చేయనున్నారు. సర్వేలో భాగంగా పాలవలస గ్రామంలో మండల తహశీల్దార్ సర్వే జరుగు ప్రాంతాన్ని సందర్శిం చారు. ఇప్పటివరకు మండలంలో 10 రెవెన్యూ విలేజ్‌లో సర్వే పూర్తి చేసామని, మిగిలినవి కూడా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఆర్ఐ మణికంత, మండల సర్వేయర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

సమాజంలో స్త్రీలకూ సమాన హక్కులు

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: సమాజంలోని మహిళలకు కూడా పురుషులతో సమాన హక్కు రాజ్యాంగం కల్పించిందని స్థానిక సీడీపీఓ నీలిమ చెప్పారు. మండలంలోని కిల్లోగూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళలకు వర్తించే చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో కొలువుంటూ విద్యనభ్యసించే ప్రతి విద్యార్థిని చదువుతోపాటు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలకు తావివ్వకుండా విద్యా ర్థులు ముందుచూపుతో ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారమైన వేళ

విశాలాంధ్ర - మల్కాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివసించే ప్రతీ నిరుపేదకు సొంతిల్లు కట్టించి ఇవ్వడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తగిన ప్రణాళికలు రూపొందించి వారికి గృహ నిర్మాణాలకు తగిన స్థలాలను ఇవ్వడం జరిగిందని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు (జీఎన్నార్) పేర్కొన్నారు. గురువారం ఆయన ఎకేసీ కాలనీ - 1 సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు గృహ స్థల మంజూరు పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా జీఎన్నార్ మాట్లాడుతూ గృహ లబ్ధిదారులకు ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో కూడిన 1,80,000 రూపాయలను అందజేయడమే కాకుండా లబ్ధిదారుని వాటా 35,000 రూపాయిలను పొదుపు సంఘాల ద్వారా రుణాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు రాజాబాబు, సోయల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గల కుతుర్ల పంచాయతీ రంగపల్లి, డబ్బాబందా, పెట్టుగోడలు, నక్కలపుటు, మొట్టుజోరు, నక్కల తడేపుటు, రంగపల్లి, గ్రామాలలో గురువారం అరుకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ కె.సాంబ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన 20 లక్షల నిధులు ద్వారా సురక్షితమైన త్రాగునీరు, సిసి రోడ్స్, డ్రైనేజ్ మౌలిక సదుపాయాల కోసం 7 గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి 2 నుండి 3 లక్షల రూపాయలు మంజూర య్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎం.పద్మ, జి.గీత, వైసీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి

విశాలాంధ్ర - యస్.రాయవరం: వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందు తున్నాయని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. గురువారం మండ లంలో భీమవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాల కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, ఇన్ చార్జ్ తహసీల్దార్ శ్యామ్, వైసీపీ నాయకులు పొలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టీఎల్‌లో స్వచ్ఛత - పక్వాడ

విశాలాంధ్ర -గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ స్థానికంగా ఉన్న ఎన్.ఎస్.టి.ఎల్‌లో స్వచ్ఛత - పక్వాడ కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్‌టిఎల్‌లో నివాస, సాంకేతిక ప్రాంతాల్లో క్లీన్ నెస్ ప్రత్యేక కార్యక్రమం సిబ్బంది నిర్వహించారు. అదేవిధంగా గో-గ్రీన్ డ్రైవ్‌లో 450 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.శ్రీనివాస రావు, అత్యుత్తమ శాస్త్రవేత్త, డైరెక్టర్ ఎన్.ఎస్.టి.ఎల్ పి.వి.ఎస్.గణేష్ కుమార్, అత్యుత్తమ శాస్త్రవేత్త, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - నాతవరం: మండల కేంద్రం నాతవరంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు మాట్లాడుతూ ెఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఎ గ్రేడ్ రకం క్వింటాకు రూ.2060, బి గ్రేడ్ రూ.2040లకు కొనుగోలు చేస్తామన్నారు. కావున రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స, నాతవరం సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, మండల వ్యవసాయాధికారి శైలజ, వెలుగు ఏపిఎం ఎం.లక్ష్మీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ దమ్ము సత్యనారాయణ, పిఎసిఎస్ సెక్రటరీ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

మానవజాతి సమైక్యతే జయహో లక్ష్యం

విశాలాంధ్ర - కోటవురట్ల: మనుషు లందరినీ ఏకం చేసి, జాతి సమైక్యతకు పాటుపడడమే జయహో ప్రధాన లక్ష్యమని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు గుడాల వెంకటరమణ అన్నారు. గురువారం మండల ప్రధాన కేంద్రంలో గల మక్కా మసీదు వద్ద జయహో రాష్ట్ర సమ్మేళన గోడ పత్రికను ఆవిష్కరించారు. మానవజాతి అభివృద్ధి సమైక్యత సాధించడానికి జయహో నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకట్రావు, సుల్తాన్, బోడపాటి రవి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా విద్య శిబిరం

విశాలాంధ్ర - భీమునిపట్నం: చిట్టివలస డిసిబి బ్యాంక్, కేర్ ఆసుపత్రుల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బ్యాంక్ ఆవరణలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని బ్యాంక్ మేనేజర్ ఎం.సాగర్ ప్రారంబించారు. కేర్ ఆస్పత్రి నుండి జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, డెంటల్, స్కిన్ విభాగాల నుండి నిపుణులైన డాక్టర్స్ పాల్గొని సుమారు 200 మంది రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆపరేషన్స్ మేనేజర్ ఎ.సత్య నారాయణ, క్లర్క్ భవాని ప్రసాద్, సేల్స్ నుండి కె.పావని, ఎస్.అఖిల్, కౌషిక్, కేర్ మేనేజర్ జి.మణికంఠ, డాక్టర్ అమరేజ్, నీలిమ, టి.సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని గొంది పాకలు పంచాయతీ ఎర్రవరంలో రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నిర్మాణం చేయ తలపెట్టిన హైడ్రోపవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ నెల 17న (శనివారం) అఖిలపక్ష ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బందుకు తమ పార్టీ తరవున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు.

సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - తగరపువలస: ఈ నెల 22, 23 తేదీల్లో జరగనున్న సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. సీఐటీయూ జోన్ ప్రెసిడెంట్ ఆర్ ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 26000 అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ సమ గ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జోన్ కార్యదర్శి రవ్వ నర్సింగరావు, జోన్ కమిటీ సభ్య లు సిహెచ్ రాము, మొగుడు ఈశ్వరరావు, వాళ్ల నాగ రాజు, భీమిలి ముతా నాయుడు స్వామి వెంకట్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర - నక్కపల్లి: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి బాలికల అండర్ 14 హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పుష్పరాగం తెలిపారు. వీరు అనంతరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలు పాల్గొంటా రన్నారు. ఈ సందర్భంగా హాకీ ఫౌండర్ సూరిబాబు, చిన్న అప్పారావు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, ఉపాధ్యాయులు సంధ్యా రాణి, పద్మావతి, ఉషారాణి, ప్రమీల రాణి, గుణవి, కనక, పిడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస్ మూర్తి, జాయింట్ డైరెక్టర్, సమాచార శాఖ వి.మణిరామ్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు మనందరి మదిలో చిరస్థాయిగా మిగిలారని జిల్లా కలెక్టర్ డా .ఎ.మల్లిఖార్జున అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడారన్నారు. ఈ

జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురంలో దారుణం

భర్తను హతమార్చిన భార్య

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ నగరంలో ఇటీవల కాలంలో క్రైమ్ రేటు విపరీతంగా పెరిగిపోతోంది. హత్యా ఘటనలు జరగని రోజంటూ లేదంటే ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. తాజాగా జీవీఎంసీ 95వ వార్డు లక్ష్మీపురంలో ఓ మహిళ కట్టుకున్న భర్తను కడతేర్చింది. పోలీసులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. లక్ష్మీపురం సమీపంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రక్కన కే.రాజేశ్వరి నివాసముంటున్నారు. భర్త నాగేశ్వ్రరావుతో ఆమెకు విభేదాలు ఉండటంతో గత కొన్నాళ్లుగా కోర్టు కేసు నడుస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి నాగేశ్వ్రరావు భార్య వద్దకు వచ్చి కేసు విత్ డ్రా చేసుకోవాలని వత్తిడి చేసారు. లేకుంటే అంతు చూస్తానని హెచ్చరించారు. దీంతో ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగి వివాదం మరింతగా పెరిగింది. ఈ క్రమంలో రాజేశ్వరి కోపంతో తన వద్ద ఉన్న ఇనుప రాడ్డుతో భర్త నాగేశ్వ్రరావు తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పెందుర్తి పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. భర్తను తానే అంత మొందించానని జగదీశ్వరి ఒప్పుకోవడంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శవపంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు.

పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: తమ పంచాయతీ అభివృద్ధి పథంలో నడిపేందుకు కీలక పాత్ర సర్పంచులదేనని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండల కేంద్రం పంచాయతీ సెక్రటరీ సర్పంచులతో మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని అన్నారు. ఆయా గ్రామాల అభివృద్ధికి తయారు చేయాల్సిన ప్రణాళికలపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర నిధులు సేకరణ వంటి వాటిపై పూర్తిస్థాయిలో చర్చించారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లు ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలని చెప్పారు. అభివృద్ధికి సంబంధించి ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం సమాన సహకారం అందిస్తున్నాయని అన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికీ ఇప్పటికిప్పుడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నారని అవి గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకోవాలని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామాల పరిధి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరో రూ.20 లక్షలు అదనంగా చెల్లించేందుకు జగన్మోహన్ రెడ్డి సూత్రప్రాయంగా అంగీకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాబురావు నీలకంఠం, బి.భాగ్యవతి, కే.త్రినాథ్, ఎస్.సుభాష్ చంద్ర, ఎస్.నర్సింగరావు, వి.రమేష్, కె.శివశంకర్, ఎంపీటీసీలు పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

భూసాధన రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నర్సీపట్నం: పేదల సాగులో ఉన్న భూములకు శాశ్వత హక్కు కల్పించి వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ నిర్వహించే భూసాధన రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని నర్సీపట్నం కృష్ణ ప్యాలెస్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. పెట్టుబడి పెట్టి చేతికి పంట రాకపోయినా నష్టాన్ని భరించుకొని ఎటువంటి పంటరుణం లేకపోయిన, మరోవైపు ప్రభుత్వం నుంచి ఎటువంటి రైతు భరోసా ఇవ్వకుండా సాగు హక్కు కల్పించకుండా ఫారెస్ట్, రెవెన్యూ దాడులను భయభ్రాంతులకు గురవుతూ ఎన్నో నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా చేత పట్టుకొని ఉద్యమాలతో వందలసార్లు ఎన్నోప్రభుత్వాలకు గోడు వినిపించుకున్న, ఎర్రజెండా పక్షాన ఎన్నో ఉద్యమాలు చేయడంతో వేల ఎకరాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న విజయవాడలో భూసాధన రాష్ట్ర సద స్సుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు, రైతు సంఘం జిల్లా నాయకులు జి. గురుబాబు, వ్య కార్మిక సంఘం సహాయ కార్యదర్శి సోదే శ్రీనివాసరావు, వ్య కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు నల్లబెల్లి శ్రీరామ మూర్తి పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం

విశాలాంధ్ర - సీలేరు: జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచనల మేరకు జికేవీధి మండలం గుమ్మరేవుల పంచాయతీ మాదిగమల్లు గ్రామంలో చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివకిషోర్ ఆధ్వర్యంలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ వాలీబాల్ క్రీడాకారులకు జిల్లా స్థాయి, మండల స్థాయి అసోసియేషన్‌లకు 10 లక్షల వరకు కార్పస్ ఫండ్ ఇచ్చే విధంగా హామీ ఇచ్చారు. మాదిగమల్లులో ఏర్పాటు చేసిన యవహో వాలీబాల్ పోటీలకు ఫోన్ సిగ్నల్ లేని ప్రాంతం అయినప్పటికీ 86 టీములు పాల్గని అతిపెద్ద మెగా టోర్నమెంట్‌గా నిలిచింది. మొత్తం 86 టీములు పాల్గనగా మొదటి బహుమతి కొత్తపాకలు గ్రామం రూ.25వేలు, ట్రోఫి, డ్రెస్ కోడ్, రెండవ బహుమతి సీలేరు రూ.15వేలు, ట్రోపి డ్రెస్ కోడ్, మూడవ బహుమతి రూ.10వేలు ట్రోఫి గెలుచుకున్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ సహాయ సహకారాలతో అమృత హృదయ చారిటబుల్ ట్రస్ట్, మెడికవర్ ఆసుపత్రుల సౌజన్యంతో దారకొండ పంచాయతీ తోకరాయి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జికేవీధి సీఐ అశోక్‌కుమార్, సీలేరు, జికేవీధి ఎస్సైలు రామకృష్ణ, అప్పలసూరి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అనకాపల్లి: కేరళలో డిసెంబర్ 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు పెంటకోట సత్యనారాయణ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎన్.భద్రం పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వారు హక్కులు కాలరాసే విధంగా పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా కుదించి కార్మిక హక్కులను హరించిందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వంటి సంస్థలను కూడా తెగనమ్మి కార్పొరేట్ సెక్టార్లకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన నరేంద్ర మోడీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకపోగా, ఉన్న ఉద్యోగాలన్నీ ఊడబీకి రోడ్డున పడవేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతు న్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ఈ మహాసభలో నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పిన్నింటి రాజు, కుమార్, రామారావు ,ప్రసాద్ ,కే సునీల్ ,చల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీఆర్ సమస్యలను త్వరతగతిన పరిష్కరించండి

విశాలాంధ్ర - పియం పాలెం: జోన్-2 పరిధిలో ఉన్న టీడీఆర్ సమ స్యలను త్వరత గతిన పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రెండవ జోన్ పరిధిలోని మధురవాడ, బక్కన్నపాలెం, నవోదయ జంక్షన్, రేవలపాలెం, కొమ్మాది, నగర పాలెం, వాంబే కాలనీ, ఎండాడ తదితర ప్రాంతాలలో పర్యటించి మాట్లాడారు. రోడ్డు నిర్మించేటప్పుడు ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో అక్కడ అధికారులు చొరవ చూపి తగు చర్యలు తీసుకొని రోడ్డు వేయాలని ఆదేశించారు. ప్రతి రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం అమలు చేస్తూ మధ్య మధ్య ఉన్న అడ్డంకులను పరిష్కరించి రోడ్లు వేయాలని ఆదేశించారు. నగరపాలెం రోడ్డు వైడెనింగ్ కొరకు, 31 మందికి టీడీఆర్ సమస్యలు ఉన్న ందున వారితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేందుకు తగు చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణం చేయువిధంగా చూడాలని ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, డిసిపి పద్మజ, ఎసిపి శాస్త్రి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఐకమత్యంగా ఉండాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: సమస్యలపై మత్స్యకారులంతా ఐకమత్యంగా ఉండి పోరాడాలని జాతీయ మత్స్యకార సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు పద్మశ్రీ అన్నారు. జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు ఆధ్వర్యంలో సంఘం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పద్మశ్రీ మాట్లాడుతూ తొండంగి మండలం, పెరుమాళ్లపురంలో నిర్మిస్తున్న అరబిందో పరిశ్రమ వలన మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏర్పాటు చేస్తున్న పైపులైను కారణంగా మత్స్యకారులు జీవనోపాధికి నష్టం కలుగుతుందని తెలిపారు. మత్స్యకారులంతా ఐక్యంగా ఉండి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొక్కా కాశీరావు, స్వామి, శ్రీను, కొర్ని రమణ, బాపన్నదొర, కంచాల దాసు, కోనాడ చిట్టిమ్మ, మోసా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌ను పరిశీలించిన డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని పి.హెచ్.సి గెమ్మెలి పరిధి సొలభంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ మెడికల్ క్యాంప్‌ను డీఎంహెచ&ఓ లీలాప్రసాద్ పరిశీలించారు. 104 వాహనం ద్వారా రోగులకు అందిస్తున్న సేవలను, చెకప్‌లను పరిశీలించారు. గ్రామాలలో నిర్దేశించిన రోజున క్యాంపు వద్దకు రోగులకు తీసుకువచ్చి సరైన వైద్యం అందునట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పి.హెచ్.సి సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డా. ఎస్. విగ్నేష్, పి.హెచ్.సి జి.మాడుగుల వైద్యాధికారి డా. రవి చంద్ర శేఖర్, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనంతగిరి: మండలం గుమ్మకోట పంచాయతీ భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 356 మంది పిల్లలకు మలేరియా రక్త పరీక్షలు నిర్వహించి పిల్లల్లో ఏ ఒక్కరికి మలేరియా లేదని నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విస్తరణ అధికారి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ దొర, ఎంఎల్‌హెచ్‌పీ రాము, రమ్యకృష్ణ, కుమారి, ఎల్ టి శ్రీదేవి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, గాలి బాబు, గోపన్న, ఏఎన్ఎంలు లక్ష్మి, కొండమ్మ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ప్రతి ఇంటి సమస్య పరిస్కరించడమే జగనన్న ధ్యేయమని యలమంచిలి ఎమ్ఎల్ఎ యు.వి.రమణ మూర్తిరాజు (కన్నబాబు రాజు) అన్నారు. గురువారం దోసూరు గ్రామంలో కో-జెడ్‌పిటిసి నర్మాల కుమార్ అధ్యక్షతన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి కృషి చేస్తున్న గొర్లె ప్రసన్న కుమార్, పైల అప్పలరాజుతో పాటు పలువురు నాయకులను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తంతడి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్‌ను ఎమ్ఎల్ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మెన్ యు.సుకుమార వర్మ, ఎమ్‌పిపి కోన సంధ్య బుజ్జి, జెడ్‌పిటిసి లాలం రాంబాబు, మండల కన్వీనర్ దేశంశెట్టి శంకర్రావు, కూండ్రపు విమలానాయుడు, గండిబోయిన వెంకట్, మోటూరు సంజీవి, ఎమ్‌పిటిసి లాలం శ్రీను, శనివాడ జువ్వలనాయుడు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి



విశాలాంధ్ర - అరకులోయ: ఇటీవల విధ్వంసం సృష్టించిన మాండూస్ తుఫాన్ ప్రభావం వలన తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గొల్లూరి పద్మ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు బుధవారం ఆమె కాంగ్రెస్ బృందంతో మండలంలోని అట్టగూడ గ్రామంలో మాండుస్ తుఫాను ప్రభావం వలన నష్టపోయిన గిరిజన రైతుల పంట పొలాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి రైతుల జాబితాలను రూపొందించి వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు గొల్లరి కొండమ్మ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లాలో అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఖాళీగా ఉన్న 49 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 37 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, రంపచోడవరం డివిజన్‌లో చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న ఐదు అంగన్వాడీ ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, చింతూరు డివిజన్ పరి ధిలో ఖాళీగా ఉన్న ఏడు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2022 డిసెంబర్ 17 నుండి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని, అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయ దలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని అన్నారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని తెలిపారు.

సచివాలయాలు సందర్శించిన మున్సిపల్ రీజనల్ డైరెక్టర్



విశాలాంధ్ర -యలమంచిలి: పట్టణ పరిధిలో గల పలు సచివాలయాలను గురువారం మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయాల సిబ్బందితో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ నిర్వహించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం యలమంచిలి శేష గెడ్డ వద్ద గల కంపోస్ట్ యార్డ్‌ను పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, శానిటరీ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఎలాన్ వర్సిటీ బృందం గీతం సందర్శన

విశాలాంధ్ర - మధురవాడ: అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిన ఎలాన్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ కాన్‌స్టెన్స్ కన్నీ లిడక్స్ బూక్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించింది. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ప్రోవైస్ ఛాన్స్‌లర్‌లు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్లతో ఎలాన్ వర్సిటీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య మేధోపరమైన సహకారం, సంయుక్త కోర్సుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ భారతదేశంలోని ఉన్నత విద్యారంగం పరిస్థితులు, గీతం విశ్వవిద్యాలయం ప్రణాళికలు, భవిష్య లక్ష్యాలను వివరించారు. వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ గీతంలో బోధన, పరిశోధనలు, కోర్సుల వివరాలను తెలియజేశారు. ఎలాన్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ కాన్‌స్టెన్స్ కన్నీ లిడక్స్ బూక్ తమ విశ్వవిద్యాలయం బోధనా విశ్వవిద్యాలయంగా ఎదిగిన తీరును, నూతన విద్యావిధానాలు, భవిష్య ప్రణాళికలను వివరించారు. కార్యక్రమంలో ఎలాన్ వర్సిటీ బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ తాడేపల్లి రఘు, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ హయ అజ్జన్, గీతం ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్.క్రిష్, గీతం రీసెర్చి కన్సల్టెన్సి డైరక్టర్ ప్రొఫెసర్ రాజా పప్పు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాన్ విశ్వవిద్యాయం ప్రతినిధులను గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ సన్మానించారు.

వరప్రసాద్ దంపతులను ఆశీర్వదించిన ప్రముఖులు

విశాలాంధ్ర - పీఎం పాలెం: విశాలాంధ్ర కొమ్మాది రిపోర్టర్‌గా పనిచేస్తున్న చింతాడ రామకృష్ణ వరప్రసాద్, సునీతల వివాహ వేడుకలు మధురవాడ శిల్పారామంలో బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దంపతులను పలువురు ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రి సిదిరి అప్పలరాజు దంపతులు, విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, మాజీ ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, విశాలాంధ్ర ఉమ్మడి విశాఖపట్నం బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి.రామకృష్ణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు, సినీ నటి రేఖ బోజ్, కార్పొరేటర్ మొల్లి హేమలత, మొల్లి లక్ష్మణరావు, ఎస్ ఐ ఎఫ్ ఎస్ అధినేత సునీల్ మహంతి, శ్రీ బాలకృష్ణతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నేతలు గంట్ల శ్రీనుబాబు, ఎంఎస్ఆర్ ప్రసాద్, సునీల్, బాలు తదితరులు వరప్రసాద్ దంపతులను ఆశీర్వదించారు.

చౌడువాడ గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండలంలోని చౌడువాడ గ్రామంలో గల శాఖ గ్రంథాలయంనకు వివిధ రకాల పుస్తకాలు నూతనంగా వచ్చాయని శాఖ గ్రంథాల అధికారిని ఎం పద్మావతి తెలిపారు. ఆమె గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భగవద్గీత. రామాయణము. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు. నవలలు. జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగునవి 630 పుస్తకాలు వచ్చాయని అని తెలిపారు. గ్రంథాలయ చైర్ పర్సన్ కొండ రమాదేవి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్ వెంకట్రావు కృషితో నూతన పుస్తకాలు ఈ గ్రంథాలయానికి రావడం జరిగిందని పద్మావతి తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

వాలంటరీ వ్యవస్థపై తప్పుడు కథనాలు తగదు

విశాలాంధ్ర - చింతపల్లి: గ్రామ వాలంటీర్ వ్యవస్థ పై తప్పుడు కథనాలు ప్రచురిస్తే చూస్తూ ఊరుకోబోమని గ్రామ వాలంటీర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ నేడు ప్రజలకు వరంగా మారిందన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి నేరుగా సమాచారం అందించడంతోపాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నది వాలంటరీ వ్యవస్థ అన్నారు. అటువంటి వాలంటరీ వ్యవస్థపై ప్రతిపక్షాల మెప్పుకోసం కొన్ని పత్రికలు తప్పుడు రాతలు రాయడం తగదని అన్నారు. వాలంటరీ వ్యవస్థను కించపరిచే విధంగా కథనాలు ప్రచురిస్తే అటువంటి యాజమాన్యాలపై వాలంటరీ వ్యవస్థ నిరసనలు చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

కనకమహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -యలమంచిలి: మార్గశిర మాసోత్సవాలలో భాగంగా నాల్గవ గురువారం పట్టణ ధర్మవరం వీధులో గల శ్రీ కనకమహలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా యలమంచిలి పరిసర ప్రాంతాల నుంచి మహిళలు గురువారం తెల్లవారుజామున నుంచే అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పసుపు, కుంకుమ, రవిక, చీరలు సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నేడు నాల్గవ శుక్రవారం కావడంతో 1008 మంది స్త్రీలు లక్ష పుష్పాల పుణ్యవ్రతంలో పాల్గొనన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

16 నుంచి ధనుర్మాసోత్సవాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని శ్రీరాధా,రుక్మిణి సమేత పాండురంగస్వామి దేవాలయంలో ఈనెల 16 నుండి వచ్చే నెల 16వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం కార్యనిర్వహ ణాధికారి నరిశే వెంకటాద్రి తెలిపారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఉభయ వేదాంత ప్రవర్తకులు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తులు రంగాచార్యులు, శ్రీమాన్ యియ్యాణ్ణి కృష్ణస్వామి ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు నిర్వహిస్తారని తెలిపారు. 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు స్వామివారిని దశావతారాల్లో అలంకరిస్తారని తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, లక్ష తులసి పూజ, లక్ష కుంకుమ పూజ, విశేష వాహన సేవ జరుగుతుందని తెలిపారు. 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు, 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు శ్రీఆండాలమ్మ వారి నీరాటోత్సవాలు, 14వ తేదీన గోదాదేవి కళ్యాణం, 16వ తేదీన తోట ఉత్సవం, ఈనెల 23వ తేదీన ధనుర్మాస సమారాధన కార్యక్రమం జరుగుతుందని నరిశే వెంకటాద్రి తెలిపారు.

వనభోజన కార్యక్రమం

విశాలాంధ్ర - జికెవీధి: జికెవీధి మండలం పెదవలస ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో గురువారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదవలస గ్రామ పెద్దలును ప్రధానోపాధ్యాయులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవంశీ, స్థానిక హెడ్ కానిస్టేబుల్ నాని, ఉప సర్పంచ్ కుమారి, రమేష్, వార్డు మెంబర్ రాంబాబు, వైసిపి కార్యకర్తలు వి.ఆనంద్, ఎం.రమేష్, వై.శ్రీను, ఎస్‌కె.మహమ్మద్, ఎస్‌కె.మీరా, కంకిపాటి శేఖర్ పాల్గొన్నారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర - చింతపల్లి: పోడు భూములు సాగు చేసుకునే గిరి రైతులకు ఆర్ఓ.ఎఫ్ఆర్ పట్టాలు వరమని బలపం సర్పంచ్ కె.రమేష్ నాయుడు అన్నారు. బలపం సచివాలయ కేంద్రంలో వీఆర్వో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాళ్లగెడ్డ, గుంజి వీధి, వేలంజువ్వి గ్రామాలకు చెందిన పోడు వ్యవసాయం చేసుకునే గిరి రైతులకు గురువారం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీలో భాగంగా మూడు గ్రామాల గిరి రైతులకు 108 పట్టాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నం నాయుడు, మూడు గ్రామాల గిరి రైతులు పాల్గొన్నారు.

కొత్త స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర - చింతపల్లి: చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని పలు విద్యుత్ స్తంభాలు శిధిలావస్థకు చేరి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున పాడైన పాత స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత ఆదేశాల మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఎక్కడ విద్యుత్ స్తంభం ప్రమాదభరితంగా ఉన్నాయో గుర్తించి ఆ స్థానాలలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు ఆ శాఖ సిబ్బంది వేగవంతంగా పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ మొట్టడం గంగరాజు పర్యవేక్షణలో ఈ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు సంజీవరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని గ్రంథాలయనికి తెలుగు, ఇంగ్లీష్, హిందీకి సంబంధించిన 672 కొత్త పుస్తకాలు వచ్చాయని గ్రంథాలయధికారిని యంయస్‌యల్ జోగేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ ఆధ్యాత్మిక బాలసాహిత్యం నవలలు పర్స నాలిటీ డెవలప్మెంట్ పుస్తకాలుతో పాటుగా వార్తపత్రికలు అందు బాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు పాఠకులు ఈఅవకాశాన్ని వినియోగించుకో వాలని కోరారు. వీటిని అందించిన చైల్డ్ పర్సన్ కొండా రమాదేవికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగావారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, జగన్నాథం, సుజాత, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్‌దారుల సర్టిఫికెట్లు పరిశీలన

విశాలాంధ్ర - కోటవురట్ల: వచ్చే జనవరి నెలలో ఇవ్వనున్న కొత్త పింఛన్ దారుల సర్టిఫికెట్లను ఎంపీడీవో చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. కోటవురట్ల సచివాలయం పరిధిలో మంజూరైన కొత్త పింఛన్ల వివరాలను తెలుసుకొని నేరుగా పింఛన్‌దారుల ఇంటికి వెళ్లి వారి వద్ద ఉన్న పింఛన్ అర్హత సర్టిఫికెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ అనిల్ కుమార్, ఉప సర్పంచ్ రాధాకృష్ణ, ఎంపీటీసీ పీవీ సూర్యరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఇదేం ఖర్మ

విశాలాంధ్ర - యస్.రాయవరం :మండలంలో పలు గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు ఇదేం ఖర్మ మన రాష్ట్రంకు అనే కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పిలుపు మేరకు కార్యకర్తలు గోడ పత్రికలను పదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుర్రం రామకృష్ణ, సుంకర శ్రీను, వంగలపూడి గోవిందు, కర్రి చందు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆయా దాష్టీకంపై బాలల కమిషన్ సీరియస్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరంలోని సీతంపేట కనకమ్మవారి వీధి అంగన్వాడీ కేంద్రంలోని ఆయా ముదున్నరేళ్ళ చిన్నారి అల్లరి చేస్తోందన్న కోపంతో అగ్గిపుల్లతో బుధవారం చురకలు పెట్టిన ఉదంతంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఫైర్ అయ్యారు. గురువారం సంభందిత అంగన్వాడీ కేంద్రాన్ని సీతారాం ఐసిడిఎస్ ప్రోజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరి,అర్బన్ 1,2 సిడిపిఓలు శ్రీలత, రమణ కుమారిలతో కలసి సందర్శించారు. మూడున్న రేళ్ళ చిన్నారిని, అక్కడే ఉన్న వారి తల్లిదండ్రులను పరామ ర్శించారు. వారి నుండి వివిధ విషయాలను సేకరించారు. చిన్నారి ముఖంపై ఉన్న చురకలను పరిశీలించిన సీతారాం వైద్య చర్యలు చేపట్టేలా ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పిల్లల ఆనంద పూర్వక హరివిల్లులుగా మలచాలే తప్ప దాష్టికాలకు, దండనలకు, దాడులకు నిలయాలుగా మారిస్తే సంభందిత సిబ్బందిపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చూస్తూ ఊరుకోబోదని అన్నారు. ఈ వ్యవహారంపై 24 గంటల్లోగా నివేదికను అందజేయడమే కాకుండా బాధ్యులపై ఎటువంటి చర్యలు చేపట్టారో సంభందిత ఉత్తర్వులను కమిషన్ కార్యాలయానికి అందజేయాలని జిల్లా కలెక్టర్,స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ ఆర్జేడీ,ఐసిడిఎస్ పి.డిలకు ఆదేశించారు. జిల్లా అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా శాఖా పరమైన చర్యలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు. కమిషన్ సభ్యుని వెంట పర్యవేక్షక అధికారి ఉమా జానకి, వివిధ వార్డుల మహిళా సంక్షేమ కార్యదర్శులు కె.విజయ,ఎ.లక్ష్మి,కె.కరిష్మా,ఆర్.సాయి హర్షిత,పి.శ్రీ లక్ష్మి తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - హుకుంపేట: నేను నిరంతర శ్రామికుడిని మీ కష్టాలు నాకు తెలుసునని అవి తీర్చడానికి తప్పక ప్రయత్నిస్తానని అరకు ఎమ్మెల్యే చెట్టిపాల్గుణ అన్నారు. గురువారం మండలంలో గల పాతకోట సచివాలయ పరిధిలో గల మర్రిపాలెం, సూదిమెట్ట, చింతల వీధి, సోడా గ్రామాల్లో పరిధిలో గల 155 గడపలకు సూర్యోదయానికి ముందే గడపగడపకు చేరుకుని వారి యోగ యోగక్షేమాలను ప్రభుత్వ పరిపాలన గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అమలుతీరులను తెలుసుకున్నారు. గిరిజన అభివృద్ధి ప్రధమ ధ్యేయంగా పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కుటిల రాజకీయ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి రెగం మత్స్యలింగం, ఎంపీపీ కూడా రాజు బాబు, మండల వైసీపీ అధ్యక్షులు జి.కొండబాబు, కో-ఆపరేట్ చైర్మన్ కిలో రామకృష్ణ, వైసిపి సోషల్ మీడియా మండల కన్వీనర్ గొల్లూరి భూషణం, స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి, ఎంపీటీసీ ఎస్.కొండమ్మ, కొట్టగుల్లి బాలమి, వైసీపీ నాయకులు శ్యాములు, చిన్నయ్య, బాలన్న, సచివాలయ సిబ్బంది పూర్ణచంద్రరావు, బాలన్న, వెంకట్రావు, అభి, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రోపవర్ ఏర్పాటు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - జికెవీధి: చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో ఉన్న నాలుగు పంచాయతీలు 32 గ్రామాల్లో 2 వేల కుటుంబాలను ముంచే హైడ్రోపవర్ ఏర్పాటు నిర్ణయాన్ని కేబినెట్ వెనక్కి తీసుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఈ నెల 17న చింతపల్లి, కొయ్యూరు జికెవీధి మండలాల్లో బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు జికెవీది మండలంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండలం కార్యదర్శి గడుతూరు సత్యనారాయణ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి గ్రామసభలు, టిఎంసి తీర్మానం ఆమోదం లేకుండా కేబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం, అన్యాయమన్నారు. గతంలో గిరిజన సంఘం, ప్రతి పక్షాలు, ఆందోళనలు చేస్తే కావాలనే ప్రజలకు వైసిపి నాయకులు రెచ్చగొడుతున్నారన్నారు. నేడు హైడ్రో, రేపు బాక్సైట్, తీర్మానాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. హైడ్రో పవర్ ఉద్యమాన్ని, బాక్సైట్ ఉద్యమంలా ఉండాలని, దీనికి అఖిలపక్ష నాయకులు సంపూర్ణ మద్దతు ఇస్తామని కోరారు. ఈబంద్‌కు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, ఇతర ప్రజానీకం, అఖిలపక్షం కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ముక్కలి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, కాంగ్రెస్ ఎసి సెల్ చైర్మన్ కోన ఎల్లరావు, సిపిఎం మండలం కార్యదర్శి అంపురంగి బుజ్జి బాబు, టిడిపి మండల నాయకుడు వండలం బాలయ్య పాల్గొన్నారు.

కచ్చితమైన ఓటరు జాబితా రూపొందించండి

రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్

విశాలాంధ్ర - పాడేరు: ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. గురువారం అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ సర్వే చేసి కొత్త ఓటర్లను గుర్తించాలని చెప్పారు. పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సాధించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష 35 వేల 417 పివిటిజీ ఓటర్లు ఉన్నారని చెప్పారు. 89 వేల ఓటర్లను సర్వే చేయడం జరిగిందన్నారు. డోర్ టు డోర్ సర్వేలో 16, 719 కొత్త ఓటర్లను గుర్తించమన్నారు. ఫారం-6 ప్రకారం 46 వేలు ఎంక్వయిరీ చేయాల్సి ఉందన్నారు. ఈనెల 23 నాటికి ఎంక్వయిరీ పూర్తి చేయడానికి అధికారులను ఆదేశించామన్నారు. 49 వేల 439 ఒకే రకమైన ఫోటోలు ఉన్నాయని సమగ్రమైన విచారణ చేసి డూప్లికేట్ ఓటర్లను తొలగిస్తామని చెప్పారు. పట్టభద్రుల వాటర్ జాబితాను పక్కగా రూపొందించడానికి అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి .దయానిధి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులిస్తున్నా ఇళ్ళు కట్టలేని రాష్ట్రం

విశాలాంధ్ర - పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం పట్టణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ఇళ్ల నిర్మాణానికి 100 శాతం నిధులు కేంద్రమే ఇస్తున్న, వాటిని వినియోగించుకుని పేదల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే స్థితి లో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవటం దారుణం అని బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మండిపడ్డారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన (గ్రామీణ) పథకం కింద రాష్ట్రానికి 1.82 లక్షల గృహాలు కేటాయిస్తే ముదున్నారేళ్లలో 5 మాత్రమే పూర్తి చెయ్యటం, వైకాపా ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్త శుద్ధినీ తెలియజేస్తుందనీ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పేద ప్రజలు సొంత ఇళ్లల్లో ఉండటం వైసీపీ ప్రభుత్వానికి ఇష్టం లేనట్టుందని,2019-23 మధ్య కాలం లో వివిధ రాష్ట్రాలు 97 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తే, ముఖ్య మంత్రి జగన్ 5 ఇళ్ళు మాత్రమే కట్టారని అన్నారు. సంక్షేమ ప్రభుత్వమని ఒకవైపు చెబుతూ మరో వైపు పేదలకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం. గత ఆర్థిక సంవత్సరం 50 వేల సోలార్ పంపుసెట్లను అందించమని నిధులిస్తే, వాటిని వినియోగించ కుండా తిరిగిచ్చేసారని,కరోనా సమయంలోనూ కేంద్రం ఇచ్చిన ఉచిత బియ్యాన్ని పక్కా దారి పట్టిం చి పేద ప్రజల పొట్ట కొట్టిన దుర్మార్గ ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం అని మండి పడ్డారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందోలి ఉమా మహేశ్వర రావు, మినుముల గోపాల పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను సందర్శించిన కార్పొరేటర్లు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జీవీఎంసీ 87వ వార్డుల పరిధిలో సిద్దార్థ నగర్‌లో ఉన్న ఉమ్మడి 87, 86 వార్డుల జీవీఎంసీ 12(ఎం.ఎల్.డి) వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను వార్డు కార్పొరేటర్లు లేళ్ళ కోటేశ్వరరావు, బొండా జగన్నాథం (జగన్) గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు వార్డులో నివాసాలు, జనసంఖ్య పెరగడం వల్ల నీటి వినియోగం పెరిగింది. ఇప్పుడు ఉన్న 12(ఎం.ఎల్.డి) వాటర్ ట్యాంక్ ను మూడు బెడ్లు పెంచి నిర్మించుటకు జీవీఎంసీ కమిషనర్‌కు నివేదించి వచ్చే 15వ ఫైనాన్స్‌లో నిర్మాణం తలపెట్టే విధంగా నూతన సంవత్సరంలో నిర్మాణం పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్యాసిరావు, గోవిందా, కృష్ణ, చిన్న మరియు జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సత్కారం

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి మండల తహశీల్దార్ డి.సుబ్రహ్మణ్య శాస్త్రికి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఆయన నక్కపల్లి మండల తహశీల్దార్‌గా నాలుగు నెలలు క్రితం జరిగిన బదిలీల్లో భాగంగా అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం నుంచి ఇక్కడికి తహశీల్దార్‌గా వచ్చారు. నాలుగు నెలలకే డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు నక్కపల్లి మండల పరిషత్ వైఎస్ ఎంపిపి వీసం నానాజీ, ఎంపిడివో సీతారామరాజు, ఇవోఆర్డీ నారాయణ, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిటి నీరజ, తదితరులు ఉన్నారు.

ఇందిరాకాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని ఇందిరాకాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, ఎంపీటీసీలు మల్లపురెడ్డి రమాకుమారి, కశింకోట సత్తిబాబు, పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు, బోడపాటి శ్రీను, పల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాలు గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆనందపురం: జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ పోలాకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ మంత్రి బాలరాజు, ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాల గోడ పత్రికలను కరపత్రములను ఆవిష్కరించారు. జోన్ 3 విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొని ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ "విద్యుత్ విలువైనది వృధా కాకుండా కాపాడుకుందాం" అని, ఎల్ ఈ డి బల్బులను, 5 స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలను వాడి విద్యుత్తును ఆదా చేయాలని కోరారు. బాలరాజు మాట్లాడుతూ "ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే 2 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసినట్లే" అని అన్నారు. జోన్ 3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ "నేటి సత్సంకల్పం రేపటి వెలుగుల సాకారం" "విద్యుత్ పొదుపుతో ఇంధనం' ఆదా" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జోన్ 3 విద్యుత్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రానికి చంద్రబాబు సీఎం కావడం అవసరం

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - మాకవరపాలెం: ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రారంభించిన ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసిపి చేస్తున్న అరాచకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడుకు మహిళలు హారతులు పట్టారు. అనంతరం లచ్చన్నపాలెం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటిసారిగా లచ్చన్నపాలెంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గడిచిన మూడున్నర కాలంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. మాట్లాడే నాయకులపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నాపైన ఎన్ని కేసులు పెట్టినా నేను భయపడేది లేదన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌లను తీసేశారన్నారు. నిత్యావసర సరుకులు ఘోరంగా పెరిగిపోయాయన్నారు. పంచాయతీ నిధులు సర్పంచ్‌లకు ఇవ్వడం లేదన్నారు. జరగబోవు ఎన్నికలలో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న తనయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్, మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోతల అప్పలనాయుడు, నాయకులు పోతల రాంబాబు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, మాజీ వైస్ ఎంపిపి ఒబ్బలరెడ్డి వెంకటరమణ, మాజీ సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ బోళెం చినబాబు, మాజీ ఎంపిటిసి బొడ్డు దేముడు తదితరులు పాల్గొన్నారు.

హయగ్రీవ స్థలాల పరిరక్షణకు కలెక్టర్ చొరవ అభినందనీయం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ మహానగరంలో కీలకమైన రెండు ఐఏఎస్ స్థానాల్లో ఉన్న ఇద్దరి అధికారుల తీరు హయగ్రీవ, సీఎస్ బిసి స్థలాల కబ్జా విషయములో తేటతెల్లమవుతుందిని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. ఆయ స్థలాల పరిరక్షణకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటుంటే ఆ స్థలాలు కబ్జాకు జీవీఎంసీ కమిషనర్ సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపించారు. రూ.500 కోట్ల విలువగల హయగ్రీవ స్థలాలకు సంబంధించి కబ్జాదారులకు జిల్లా కలెక్టర్ మల్లికార్జున నోటీసులు ఇవ్వడం అభినందనీయమన్నారు. అదే స్థలాల్లో నిర్మాణాలకు జీవీఎంసీ కమిషనర్ అనుమతులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. గురువారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ హయగ్రీవ స్థలాల కబ్జాదారులకు ఇచ్చిన నోటీసులను ఆయన చూపించారు. ఎండాడ గ్రామంలోని సర్వే నంబర్ 92/3లో 12 ఎకరాల 51 సెంట్లు భూమిని హయగ్రీవ ఫార్మ్స్ డెవలపర్స్ కి అప్పటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అనాథలకు, వృద్ధులకు మౌలిక వసతులతో కాటేజీలు నిర్మించి ఇవ్వాలని కేటాయించినట్టు తెలిపారు. అయితే నాటి నుండి నేటి వరకు వృద్ధుల అనాథల కోసం నిర్మాణాలు చేపట్టలేదని చెప్పారు. 2018లో మూడేళ్లలో పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కు హయగ్రీవ ఫార్మ్స్ డెవలపర్స్ చెప్పారని, ఏళ్లు గడిచిన నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. అయితే ఈ స్థలాన్ని ఎంపీ ఎంవీవి సత్యనారాయణ, స్మార్ట్ వైజాగ్ సిటీ మాజీ చైర్మన్ జీవి కలసి రియల్ ఎస్టేట్ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. దీనిపై హయగ్రీవ ఫార్మ్స్ డెవలపర్స్ జగదీశ్వరుడిని వారు బెదిరించినట్టు సెల్ఫీ వీడియో అప్పట్లో బయటపడిందన్నారు. ఈ ఏడాది జనవరి 4న హయగ్రీవ ఫార్మ్స్ భూములు దుర్వినియోగం అవుతున్నాయని, ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. దానిని పక్కన పెట్టేసి తాడేపల్లిగూడెం ప్యాలెస్ నుండి ఎంవివి, జీవిలకు అడ్డుగోలుగా రాయించేసారని ఆరోపించారు. 32 వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని వీరికి రిజిస్ట్రేషన్ చేసేసారని మండిపడ్డారు. దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, గత ఏడాది నుండి జనసేన దీనిపై ఆందోళన చేస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ హయగ్రీవ భూములను రద్దు చేయాలని నోటీసులు ఇస్తే జీవీఎంసీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కమిషనర్ గా రాజబాబు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పి, ఎందుకు హయగ్రీవ పనులు నిలిపివేయడం లేదన్నారు. క్రైస్తవ ఆస్తుల ముసుగులో సి బి సి ఎన్ సి, సోషల్ వెల్ఫేర్ స్థలాలను ఎంవివి, జీవిలు కబ్జా చేస్తుంటే తూతూ మంత్రంగా బోర్డు పెట్టారని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండాల్సిన కమిషనర్ రాజబాబు కబ్జాదారులకు కొమ్ముకాస్తు గజం స్థలం పోకుండా రూ.63 కోట్ల టిడిఆర్ ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం వలన 14 మంది ఐఏఎస్ అధికారులు బలైపోయారని, వారంతా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇదే పరిస్థితి రాజాబాబుకు దాపురించి శిక్షింపబడతారని ఆయన హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూములను రక్షిస్తుంటే, రాజాబాబు వాటిని భక్షిస్తున్నారని ఎద్దేవా చేశారు. సర్కార్ జీతం తీసుకుని అధికార వైసిపి నాయకులకు ఊడిగం చేసేయడం హేయమన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు శ్రీనివాస్ పట్నాయక్, ఆర్ కృష్ణ, రీజనల్ కోఆర్డినేటర్లు నాగలక్ష్మి శాలినీ దేవి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఉప విద్యాశాఖాధికారిగా ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర - యలమంచిలి: యలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా గురువారం నాడు ఎన్.ప్రేమ్ కుమార్ యలమంచిలి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ డిప్యూటీ డీ ఈ ఓ గా పనిచేసిన లక్ష్మణరావు విశాఖపట్నం డి ఈ ఓ కార్యాలయంలో ఏ డి గా బదిలీ అయ్యారు.

తడిచిన పనల పరిశీలన

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: యలమంచిలి మున్సిపాలిటీ, మండల పరిధిలో సోమలింగపాలెం, గొల్లగుంట రెవెన్యూ పరిదిలలో తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను గురువారం అనకాపల్లి జిల్లా వ్యవసాయా ధికారి మోహన్ రావు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయిన ప్రతీ రైతు పొలాలలో క్షేత్ర స్థాయిలో తమ సిబ్బంది పర్యటించి పరిస్థితిని పరిశీలించి, పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారన్నారు. రంగు మారిన ధాన్యాన్ని రైతులు ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో అమ్ముకోవ దానికి చర్యలు తీసుకుంటామని రైతులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎ డి ఏ సుమంత, ఎ ఈ ఓ దేవుడు, వి ఎ ఎ రీనా, అనురాధ, రైతులు కర్రి పరమేశ్వరరావు, భూలోకనాయుడు, కొండలరావు, యల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

24వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణ పరిధిలో 24వ వార్డులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇంఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలను కలిసి కర పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నానాజీ,కౌన్సిలర్ ఎమ్. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయానికి కొత్త పుస్తకాలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ కొండ రమాదేవి, కార్యదర్శి ఆర్.వెంకటరావు ప్రోత్సాహంతో మాకవరపాలెం గ్రంథాలయంకు 758 పుస్తకాలు సరఫరా చేయడం జరిగిందని గ్రంధాలయాధికారి వి.చంద్రకళ తెలిపారు. కావున విద్యార్థులు, పెద్దలు అందరూ ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూడు మండలాల వైసిపి శ్రేణులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ సచివాలయంలో కన్వీనర్ల నియామకంలో భాగంగా ముగ్గురిలో, ఒక మహిళ ఖచ్చితంగా ఉండాలని అలాగే పదవి అంటే అధికారం కాదు బాధ్యతగా భావించాలని అన్నారు. ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా పనిచేసి పార్టీ బలోపేతంకి కృషి చేసి గెలుపే లక్ష్యంగా పని చేయాలని వైసిపి శ్రేణులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జ్ మహేష్, మూడు మండలాల వైసిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చాముండేశ్వరిని దర్శించుకున్న ఎంవీఆర్ తనయుడు సంజయ్

విశాలాంధ్ర - అనకాపల్లి: స్థానిక భీముని గుమ్మ ంలో గత కొన్ని సంవత్సరాలుగా నవశక్తి మందిరంలో పూజలు అందుకుంటున్న భవాని మందిరంలో చాముండి హెూమం నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు సంజయ్‌లు విచ్చేసారు. ఆలయ కమిటీ వారిని సాదరంగా ఆహ్వానించారు. అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తండ్రి తనయులు ఇరువురికి సాలువాలు కప్పి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మందిరం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర - యలమంచిలి: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం నాడు యలమంచిలి పట్టణ మార్కెట్ సెంటర్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలంటూ ఆమరణ నిరాహార దీక్ష పూని తన ప్రాణాలనే పణంగా పెట్టి తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకు తిరిగేలా చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం రూరల్ జిల్లా అధ్యక్షులు కట్టా సత్యనారాయణ, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గొర్లె నానాజీ, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ ఇత్తంశెట్టి రాజు, టౌన్ సెక్రెటరీ ఆదారి రమణబాబు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు,పార్టీ నాయకులు ఆదారి ఆదిమూర్తి, సన్యాసినాయుడు, శ్రీను, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, బి నాగేశ్వరరావు, జి శ్రీనివాసరావు రాంబిల్లి మహిళా అధ్యక్షురాలు కొఠారు దల్లమ్మ దేవి, సాగర్ హుస్సేన్, కరణం రవి, సుబ్బయ్య నాయుడు, శ్రీను, గొర్లె బాబురావు, మల్ల చిన్నారావు, ఠాగూర్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: స్థానిక శాఖా గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు, స్వర్గీయ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు, ఎన్‌టి సీతారామమూర్తి, రఘురామరాజు, సూరిబాబు, వి.నాగరాజు, తుమ్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం జంక్షన్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఘనంగా జరిగే మాజీ శాసనమండలి సభ్యులు, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారతదేశ రాజకీయ పటంలో మార్పులు జరగడానికి భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడడానికి కారణం పొట్టి శ్రీరాములు బలిదానమేనని వారి ఆశయాలను ఆకాంక్షలను వల్లే వేయడం వరకే పరిమితమైన కాలంలో వాటిని అక్షరాల ఆచరించిన చూపిన ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరే సతీష్, బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్, మల్ల గణేష్, దూలం ప్రసాద్, దాడి వీర వెంకట అప్పారావు, కసిరెడ్డి శీను, ఆకుల నానాజీ, సాలాపు నాయుడు, కొణతాల బాలకృష్ణ, పెంటకోట వరప్రసాద్, అండిబోయిన శేషు, మల్ల శివన్నారాయణ, విలా శ్యామ్, విల్లూరి రమణబాబు, కాండ్రేగులు సత్యనారాయణ, బుద్ధ విశ్వనాథం, పెంటకోట శివరాం తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితాన్ని, ఆయన చేసిన త్యాగాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సమావేశంలో ఆమె మాట్లాడారు. పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న జన్మించారని, ఇంజనీరింగ్ చదివి, రైల్వేలో ఇంజనీర్‌గా స్థిరపడ్డారని, 28 సంవత్సరాలకే భార్యను, బిడ్డను కోల్పోయి 30 సంవత్సరాల వయసులో ఉద్యోగాన్ని వదిలి, సబర్మతి ఆశ్రమం చేరి, గాంధీ శిష్యుడిగా జాతీయ ఉద్యమంలో ప్రవేశించారని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి మాట్లాడుతూ ప్రముఖుల జీవిత చరిత్రలను విద్యార్థులు చదవాలని, వారి ఆశయ బాటలో నడవాలని అన్నారు. సమావేశంలో గ్రంథాలయ అధికారి జి.శిరీష మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రముఖుల చరిత్రలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

నక్కపల్లి: మండలంలో చినదొడ్డిగల్లు శాఖ గ్రంధాయలంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రంధాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మూలకారకుడైన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణకు నేటితో 70 ఏళు ృ అని, రాష్ట్రం కోసం 58 రోజులు ఏకదాటిగా నిరాహారదీక్ష చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు నాటి పాలకుల నిర్లక్ష్య ధోరణికి ప్రతీకగా నిలిచి అత్మార్పణ గాలించారని తెలిపారు. అనంతరం విద్యార్థులుచే అమరజీవి చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, ఉపాధ్యాయులు జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలం పాట

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో పిడిఎస్ బియ్యము కు సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద వేలం పాట ఏర్పాటు చేసినట్టు తహశీల్దార్ లోకేశ్వరరావు తెలిపారు. మండలంలో ఇటీవల స్వాధీనం చేసుకున్న 13,150 కిలోల పీడీఎస్ బియ్యానికి వేలంపాట జరుగుతుందన్నారు. గత ఏడాది స్వాధీనం చేసుకున్న 13,150 కిలోల బియ్యాన్ని, పద్మనాభంలో ఉన్న సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద ఉదయం 10 గంటలకు వేలంపాట జరుగుతుందన్నారు.

ఘంటసాల గానం అజరామరం: యార్లగడ్డ

విశాలాంధ్ర -విశాఖసిటీ: ఘంటసాల గానం అజరామరం నిలుస్తుందని పద్మ భూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కొనియాడారు. విశాఖపట్టణం సాంస్కృతిక సేవా సంస్థ రాగమాలిక ఆధ్వర్యంలో కళా భారతి ఆడిటోరియం లో ఘంటసాల శత జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భగవత్ గీతను తన మధుర గాత్రంతో మానవ జాతికి అందించిన మహెూన్నత సంగీత విద్వాంసుడు ఘంటసాల అని యార్లగడ్డ కొనియాడారు. తొలుత జ్యోతి ప్రజల్వన చేసి ఆయన ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమానికి రాగమాలిక అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షత వహించారు. అతిథులుగా లీడర్ పత్రిక అధిపతి వివి రమణ మూర్తి, నాగర్జున విశ్వ విద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ వి. బాల మోహన దాస్, సంస్థ గౌరవ అధ్యక్షులు వంకాయల తాతాజి, డా. ఎ. గాంధీ, కార్యదర్శి డి. సత్యనారాయణ, ఎస్.ఎస్.పార్థు, కన్వీనర్ మహ్మద్ ఖాన్, కో కన్వీనర్ ఎం.వి. శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విశాఖకు చెందిన సాంస్కృతిక సేవ సంస్థ రాగమాలిక ఆధ్వర్యంలో ఘంటసాల శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన గీతాలాపన ఆద్యంతం ఆబాల గోపాలాన్ని అలరించింది.

ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - అనకాపల్లి: ఏఐటీయూసీ 42వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ్ పిలుపునిచ్చారు. గురువారం ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని అల్‌పూజలో జాతీయ మహాసభలు ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు జరగనున్నాయని జాతీయ మహా సభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్ కార్య క్రమం జరుగుతుందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, ఆదానీ అంబానీ లాంటి బహుళ జాతి సంస్థ లకు సుమారు పది లక్షల కోట్ల రూపాయలు రుణాలు రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నేడు దేశంలో సామాన్య మధ్యతరగతి ప్రజలు బతికి బట్ట కట్టే పరిస్థితి లేదని అన్నారు. కార్మిక చట్టాల్ని రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని అంతేకాకుండా కార్మికులు రైతులు సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఎల్.వి.రమణ, లోవరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ యలమంచిలికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణ పురపాలక సంఘ పరిధిలో క్లాప్ ఆక్టివిటీస్‌లో భాగంగా మున్సి పల్ ఆఫీస్‌లో నాల్గవ రోజు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి ఆధ్వర్యంలో 13 సచివాలయాల పరిధిలో ఎస్‌హెచ్‌జి సభ్యులు, మెప్మా సిబ్బంది, వాలంటీర్లకు క్లాప్ (జగనన్న స్వచ్ఛ సంకల్పం)పై అవగాహన, తడి పొడి చెత్తను వేరు చేయుట వల్ల కలిగే లాభాలు, ప్లాస్టిక్ నిషేధం, హెూమ్ కంపోస్ట్ తయారు చేయు విధానం, యూజర్ చార్జెస్, పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం వాలం టీర్లకు, ఎస్ హెచ్ జి మెంబర్లకు ఎస్సే కాంపిటీషన్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ క్లాప్‌పై తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సచివా లయ సిబ్బంది, వాలంటీర్లు క్లాప్ మార్గదర్శకాలు అనుసరించి పట్టణాన్ని స్వచ్ఛ యలమంచిలిగా స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంక్‌లో ముందుండడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం చేశారు.ఈ కార్యక్ర మంలో టిపిఓ శ్రీలక్ష్మీ, సిఎంఎం (మెప్మా) పద్మావతి, మేనేజర్ ప్రభాకర్, ఏఈ ఉమా, శానిటరీ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పి.త్రినాథ్ పాల్గొన్నారు.

సైకో పాలనకు చరమగీతం

మాజీ మంత్రి అయ్యన్న

విశాలాంధ్ర - నర్సీపట్నం: సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి అంటూ మాజీమంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండలంలోని కొత్త లక్ష్మీపురం గ్రామంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా పెద్ద బొడ్డేపల్లి జంక్షన్ నుంచి కొత్త లక్ష్మీపురం గ్రామం వరకు ర్యాలీగా వెళ్లి ప్రభుత్వం చేస్తున్న తప్పులను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాజీ మంత్రి మాట్లాడుతూ సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి అని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సాఫ్ట్వేర్ కంపెనీలు పోయాయని, హార్డ్వేర్ కంపెనీలు పోయాయని, అండర్వేర్ కంపెనీలు కూడా పోయాయని ఎద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి భీమా సౌకర్యం 18 నుంచి 60 ఏళ్ల వరకు ఉండేదని కానీ ఇప్పుడు అటువంటిదేమీ కనిపించట్లేదు అన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ,

తెలుగు యువత నాయకులు గవిరెడ్డి వెంకటరమణ, గబ్బడ మాజీ సర్పంచ్ ఇర్లే రాజేశ్వరి ఇతర మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాచీన ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రాధ్యాన్యత ఇవ్వండి

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రంలో అనేక పురాతన ఆలయాలు శిధిలావస్థకు చేరుకుంటు న్నాయని, వాటి జీర్ణోద్ధరణకు దేవాదాయ శాఖ ప్రాధాన్యత ఇవ్వాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి సూచించారు. నూతన ఆలయాల నిర్మాణానికి అనేక మంది ధార్మిక వేత్తలు ముందుకొస్తున్నందున జీర్ణోద్ధరణ చేపట్టాల్సిన అవసరమే ఎక్కువగా కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా శ్రీకూర్మం, ద్రాక్షారామం వంటి ఆలయాల్లో కుంభాభిషేకాలు నిర్వహించాలని సూచించారు. గురువారం మధ్యాహ్నం దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమిషనర్ హరి జవహర్‌లాల్ విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. స్వరూపా నందేంద్ర స్వామితో అనేక అంశాలపై చర్చించారు. శాఖాపరంగా ఇటీవల ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలను స్వరూపానందేంద్ర స్వామి దృష్టికి తీసుకొచ్చారు. స్వరూపానందేంద్ర స్వామి ప్రస్తావించిన అంశాలపై కమిషనర్ హరి జవహర్‌లాల్ సానుకూలంగా స్పందించారు. భూముల విషయంలో రాజీ పడేది లేదని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ హామీ ఇచ్చారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో సన్నీకి తీరని అన్యాయం

విశాలాంధ్ర - వి.మాడుగుల: విద్యుత్ శాఖ అధికార్ల పుణ్యమా అంటూ ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మంచాన పడ్డాడు. గతంలో నిరుద్యోగ యువతకు ఎరవేసి అధికార్లు చెయ్యాల్సిన పనులను వారితో చేయించుకునే విధంగా వ్యవహరిస్తున్న పరిస్థితుల్లో, విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులూ ఉన్నాయి. అయితే అదే మాదిరిగా గత నెల 28వ తేదీన అదే విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు బలైపోయిన పరిస్థితి పాఠకులకు తెలిసిందే. మాడుగుల కేంద్రం మోదమాంబ కాలనీకి చెందిన యువకుడు ద్రాక్షారపు సన్యాశిరావు (సన్ని) (24) నిరుద్యోగి కావడంతో కొన్నేళ్లుగా విద్యుత్ శాఖ అధికారులు, సన్నిని వారి వెంట తిప్పుకొని ఎక్కడ ఏ విద్యుత్ సమస్య వచ్చినా ఆ చోటుకి బాధితుడు సన్నిని పంపించి సమస్య పరిష్కరించేవారు. ఈ తరుణంలో గత నెల 28వ తేదీన సోమవారం సాయంత్రం నాలుగున్నర సమయంలో ఎప్పటిలాగానే విద్యుత్ సమస్య పరిష్కరించి రమ్మని స్థానిక హైస్కూల్ కాలనీకి పంపించారు. సమస్య పరిష్కరించేందుకు స్థంభం ఎక్కిన సన్నీ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలైన బాధితుడిని విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ త్వరితగతిన వైద్య పరీక్షలు అందక పోవడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే విద్యుత్ షాక్‌కు గురైన బాధితుడు సన్నికి కుడి కాలు, ఎడమ చెయ్యి తీయకపోతే ప్రమాదం ఉందని భావించి వైద్యులు చెప్పడంతో వెను వెంటనే బాధితుని కుటుంబ సభ్యులు అంగీకరించారు. దీంతో షాక్‌కు గురైన సన్నీకి ఎడమ చెయ్యి, కుడి కాలుని తొలగించారు. అయితే అందొచ్చిన కొడుకు మంచాన పడి ఉంటే ఎలా అంటూ, ఇకపై మా పరిస్థితి ఏంటి అంటూ కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. విద్యుత్ షాక్‌కు గురై ఇంటికే పరిమితమైన తన కుమారుడు సన్నీకి తగిన న్యాయం చేకూరే విధంగా అధికార్లు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, కోరుతున్నారు.

పేకాట శిబిరంపై దాడి

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని పులపర్తి, కొక్కిరాపల్లి గ్రామాల్లో పేకాట ఆడుతున్న వారిపై గురువారం రూరల్ ఎస్సై కె.సన్నిబాబు దాడి చేసి 10 మంది వ్యక్తులు నుంచి రూ.22,380 ల నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

చీమలాపల్లి పంచాయతీలో సమగ్ర భూ సర్వే

విశాలాంధ్ర - అచ్యుతాపురం: చీమలాపల్లి పంచాయతీలో సర్పంచ్ సియ్యాద్రి బుజ్జి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి సమగ్ర భూ సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. సుమారుగా 1100 ఎకరాల భూ సర్వే జరగనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసి నగిరెడ్డి నాగేశ్వర్రావు, మాజీ సర్పంచ్ సియ్యాద్రి బైరాగినాయుడు, మజ్జి రమణ, పైల రామునాయుడు, నరమాల నాగేశ్వర్రావు, సెక్రటరీ పైల భాస్కర్రావు, విఆర్ఓ లోవరాజు, సర్వేయర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 52 రద్దు చేయాలి

ఆదివాసి జేఏసీ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - అరకులోయ: ఏజెన్సీయేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 52ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అరకులోయ పర్యాటక కేంద్రంలో గురువారం ఆదివాసి జేఏసీ నిరసన ర్యాలీ చేపట్టింది. ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడం కోసం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ఇతర ఏజెన్సీ ఏతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని జీవో 52ను జారీ చేసిందని అన్నారు. ఇది గిరిజన ప్రాంత అర్హులైన గిరిజన కులాలకు భంగం కలిగించే విధంగా ఉందనే వాదన గత కొద్ది నెలలుగా మన్య ప్రాంతా వ్యాప్తంగా వినిపిస్తుందన్నారు. దీంతో ప్రభుత్వం కళ్ళు తెరిపించి జీవో నెంబర్ 52ను రద్దు చేయించాలన్న దృఢ సంకల్పంతో ఆదివాసి జేఏసీ నిర్విరామ కృషి జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే అరకులోయలో జీవో నెంబర్ 52కు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టింది. ఈ సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఆదివాసి జేఏసీ నాయకులు కోడా సింహాద్రి, పాంగి నందో మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన గిరిజన చట్టాలు హక్కులకు విరుద్ధంగా ప్రభుత్వం తమ రాజకీయ స్వలాభంకోసం ఓటు బ్యాంక్‌ను పెంచుకోవడం కోసం అనేక కుట్రలు కుతంత్రాలకు తెరతీస్తుందని మండి పడ్డారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఆశయాలతో తమ పిల్లలను చదివించుకుంటూ మంచి ఉద్యోగం లభిస్తుందని కలలు కంటున్న ఏజెన్సీ గిరిజన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు జీవో నెంబర్ 52 ను సాపంగా మారిందని వారు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో కాకుండా ఓట్ల లాభ పేక్షతో కాకుండా ప్రస్తుతం ఉన్న గిరిజన కులాల గిరిజన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగుల ఉన్నతిని దృష్టిలో తీసుకొని తక్షణమే జీవో నెంబర్ 52 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వంపై ముప్పేట దాడి తప్పదని వారు హెచ్చరిస్తారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.